# పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



5లో

ప్రజాజ్యోతి



భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 27 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5



# భగ్గుమంటున్న భానుడు

- సూర్యుని ప్రతాపానికి బెంబేలెత్తుతున్న ప్రజలు..
- శీతల పానీయాలకు పెరుగుతున్న గిరాకీ
- సేద తీరేందుకు చెట్ల కింద చేరుతున్న జనం
- ఉబ్బతీత, ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి
- మరోవైపు అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు

రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఎండలు తీవ్రత మరింత పెరిగి సూర్యుడు తన ప్రతాపాన్ని భూగోళంపై చూపిస్తూ నిప్పుల కొలిమిలా ఉంటున్నాడు. ప్రస్తుతం ఎండాకాలమైనా వాతావరణం మండేకాలంలా వుంది. రాష్ట్రంలో ఎండలు మండుతుండుగా మండలంలో సైతం ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ఈ సంవత్సరం ఏప్రియల్ నెలలోనే భానుడు భగ్గుమంటున్నాడు. భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎండను తట్టుకోలేక సేదతీరేందుకు చెట్ల క్రిందకు చేరుతున్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వేసవి తీవ్రత ఎక్కువగానే కనిపిస్తుంది. మరో వైపు వాతావరణ శాఖ కూడా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయట తిరగవద్దంటూ హెచ్చరికలు జారీ చేసింది...

2 లో

■ బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి

## ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుంది**

**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.*

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ, కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ..... గత పదిలుగా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కొంటుపడిందని, మళ్లీ ఇంకో ఐదు ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కి పోకుండా ఉండేందుకు

మిగతా 2 లో..



## ప్రభుత్వం ఏర్పడి 4 నెలలే

- 10 సంవత్సరాలు మాయమాటలే చెప్పారు
- ఖజానా మొత్తం ఖాళీ చేసి వెళ్లారు
- మీరా మాట్లాడేది
- ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ చేయటం తథ్యం
- రామసహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి.. మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే జారె



5లో

# భగ్గుమంటున్న భానుడు..

బూర్గంపహాడ్, ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి

సుర్రుమంటున్న సూరీడు ప్రతాపానికి ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. వేసవి వచ్చిందంటే చాలు భయభ్రాంతులకు గురయ్యే మండలవాసులు ఈ వేసవి సమయానికే బెంబేలెత్తుతు న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఒకప్పుడు ఎండాకాలమంటే చల్లగా ఉంటుంది అని అనుకునేవారు. కాని ఇప్పటి ఎండాకాలం ఎండలకు చల్లదనం పోయి వేడిమి తాకుతుంది. దీంతో మండల వాసులు ఎండ. తాకిడిని తట్టుకోలేక ఇళ్ళనుండి బయటకు రాకుండా గృహాల్లోనే సమయం గడుపుతున్నారు. సాయంత్రం 6 గంటలైనా బయటకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. తప్పనిసరి



పనులున్న వారు తప్ప మిగతా ప్రజలందరూ బయటకు రాని పరిస్థితి నెలకొంది. మండలం అత్యధిక భాగం అడవితో నిండి ఉండేవి. ప్రస్తుతం అడవులు సైతం క్రమేపీ తగ్గడంతో ఎండతీవ్రత సైతం క్రమేపీ పెరుగుతుంది. మధ్యాహ్న సమయంలోనైతే అసలు బయటకు వచ్చే పరిస్థితే కనిపించడం లేదు. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు జంతువులు పక్షులు దాహార్తి కోసం వెంపర్లాడుతున్నాయి. ఎండ వేడిమి పెరగడంతో అత్యవసరమైతే తప్ప ఎండలో తిరగద్దని వైద్యులు సూచిస్తున్నారు.

### శీతల పానీయాలకు పెరిగిన గిరాకి

శీతల పానీ యాలను తాగుతూండతంతో శీతల పానీయాలకు గిరాకీ పెరుగుతుంది. ఈ శీతలపానీయాలను సేవించిన ప్రజల చల్లని గాలి, చల్లదనం కోసం చెట్ల కింద చేరుకోని సేద తీరుతున్నారు. ఇప్పుడే ఎండ తీవ్రత ఇలా ఉంటే మే నెలలో ఇంకా ఎలా ఉంటుందో అని ఆందోళన చెందుతున్నారు. ఈ ఎండ తీవ్రతకు జనాలు రోడ్లమీదకు రాకపోవడంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం గం. 6. 00 తరువాత గాని బయటకు వచ్చి తమ పనులను చక్కదిద్దు కుంటున్నారు



# ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం






(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీతోనే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలోచించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని కూడా అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు దీవించాలని,భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ని గెలిపించుకోవడం ద్వారా, ఎమ్మెల్యే నిధులు,ఎంపీ నిధులు తెచ్చుకుని భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం ఉందని,ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రివర్యులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నందున, వారి ముగ్గురు సహకారంతో భద్రాచలం నియోజకవర్గని వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఎన్నికల అయన ప్రచారంలో ప్రజలకు వివరించారు.

**ప్రజలతో మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....**

దక్షిణాయోధ్యగా పేరుగాంచినటువంటి భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ, పదియేలు తెలంగాణను పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ అభివృద్ధి పై ఆలోచన లేకుండా భద్రాచల రామాలయాన్ని విస్మరించారని,

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ భద్రాచల అభివృద్ధికి కట్టుబడి ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేసి తీరుతుందని,

పోరిక బలరాం నాయక్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడం ద్వారా, తిరుమల తిరుపతి , యాదాద్రి తరహాలో గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం లాగా రామాలయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన ప్రజలకు వివరించారు.

ఎన్నికల ప్రచారంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,

రాగం సుధాకర్, ఆలీ పాషా, నర్రా రాము,దుద్దుకూరు సాయిబాబా, గండేపల్లి హనుమంతరావు, ఎండి నవాబ్, అన్నేం రామిరెడ్డి,అన్నేం వెంకటేశ్వర రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,ఒంగోలు దేవకి, కట్టా కళ్యాణి, పద్మప్రియ, రూపా దేవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి ఎడవల్లి

### –ఆహ్వానించిన చేరికల కమిటీ– ఛైర్మన్ జగ్గారెడ్డి

కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడవల్లి కృష్ణ తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో చేరికల కమిటీ– ఛైర్మన్ జగ్గారెడ్డి అధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి ఎడవల్లికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, చావా వీరయ్య చౌదరి, బొమ్మిడి మల్లికార్జున్, పల్లపు వెంకటేశ్వర్లు, సిరంగి శ్రీనివాస్, చింత నాగరాజు, చారి, పెంకి శ్రీను, కత్తెర హనుమంతరావు, శెట్టిపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎడవల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎడవల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# రహదారిని మూసివేసే అర్హత అటవీశాఖకు ఎక్కడిది.?

**- ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రహదారిని తక్షణమే పునరుద్ధరించాలి..**
**- సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**
**- బారి గేట్లు తొలగించకపోతే ఆందోళనకు సిపిఐ సిద్ధం..**
**- మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన సీపీఐ నేతలు**



**పాల్వంచ, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** పాల్వంచ నడిబొడ్డున పలు కాలనీలు బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులను కలిపే ప్రధాన రహదారిని మూసివేసే అర్హత అటవీ శాఖకు ఎక్కడదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం ప్రశ్నిం చారు. శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రోడ్డులో అటవీ శాఖ అక్రమంగా బారి గేట్లు తో రహదారి మూసివేసిన విష యం తెలుసుకున్న సీపీఐ నాయకులు రహదారిని పరిశీలించి స్థానికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ను కలసి సమస్యను తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాల్వంచ పంచాయితీ కాలం నాటి నుండి ప్రజలు నిత్యం తమ పనుల మీద ఈ రహదారి గుంటనే రాకపోకలు సాగి స్తూ ఉంటారని, అటవీశాఖ అధికా రులు తమ ఇష్టానుసారంగా రహదా రిని మూసివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. తమ పరిదిదాటి అటవీ శాఖ అధికారులకు ప్రవర్తిం చడం తగదుని, తమ ఇష్టానుసారం వ్యవహ రి స్తున్న అటివిశాఖ అధికా రుల తీరుపై జిల్లా కలెక్టర్ స్థానిక శాసన సభ్యులకు ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ అధికా రులు ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రహదారిని తక్షణమే పునరుద్ధరించాలిని లేనిపక్షం లో పోరాటం తప్పదని హెచ్చరిం చారు. అటవీశాఖ అధికారుల తీరులో మార్పు రాకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ స్వామికి వినత్రపత్రం అందించారు. 24 గంటల్లో అటవీ శాఖ అధికారులు పెట్టిన బారి గేట్లు తొలగించకుంటే ప్రత్యక్ష ఆందోళన కు సిపిఐ సిద్ధంగా ఉందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసు మల్లి సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వం రావు, ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధా కర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాస రావు, నరహరి నాగేశ్వం రావు, అన్నారపు వెంకటేశ్వర్లు, గాలి పద్మ, లక్ష్మీ, sk.పాషా, జకరయ్య, వైఎస్ గిరి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామకృష్ణలి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు చాలా కీలకమైన




**పాల్వంచ, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైనదని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, మే 13న జరిగే పార్లమెంటు ఎలక్షన్స్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత దృశ్య అందరూ ఉదయం 6 గంటలకే పనులకు హాజరుకావాలని, కొలతల ప్రకారం 300 రూపాయలు వచ్చే విధంగా పనులు చేసుకుని ఉపాధి హామీ ద్వారా ప్రతి కుటుంబం 100 రోజులు పని చేసి ఈ సంవత్సరం 30 వేల రూపాయల ఆదాయం పొందాలని సూచించారు. అనంతరం పోలింగ్ స్టేషన్ నందు సౌకర్యాలు ర్యాంపు, బాత్రూం ఫెసిలిటీ, నీటి సౌకర్యం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్య దర్శి సతీష్, క్షేత్ర సహాయకులు మాలోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షపదవికి బిక్కుమళ్ల రాజీనామా



**ములకలపల్లి, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** మండల కేంద్రమైన ములకలపల్లి బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బిక్కుమళ్ల సుధా కర్ శుక్రవారం ప్రకటించారు. ఈ మేం కు రాజీనామా పత్రాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు పంపిన ట్లు తెలిపారు. గత కొద్దికాలంగా పార్టీ లో గ్రామ అధ్యక్ష పదవిలో ఉన్న తనకు పార్టీలో మండల అధ్యక్షుడు మోరం పూడి అప్పారావు ప్రవర్తన నచ్చక బీఆర్ఎస్ సభ్యత్వానికి, గ్రామకమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# వీధిలైట్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలి

**- రహదారిపై ఇసుక, బొగ్గు లారీల అతివేగాన్ని అరికట్టాలి..**



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్ స్ట్) సీపీఐ సాంబయ గూడెం గ్రామ శాఖ సమావేశం సంకిపల్లి సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు మాట్లాడుతూ సాంబయ్ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటు వంటి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తి వైఫల్యం చెందారని, అంతర్గత రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలవలు తీయక డైనోల్ సిస్టం లేకపోవడంతో వర్షాకాలం లో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సాయంత్రం పూట. వీధిలైట్లు లేక పోవడం వలన బయటికి రావాలంటే రాలేకపో తున్నారు. రాత్రి వేళల్లో .పశువులు యాక్సిడెంట్ కు గురి అవుతున్నాయి .గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో పూర్తి వైఫల్యం చెందారని, సాంబయ్ గూడెం ప్రధాన రహదారిపై అతివేగంతొ తిరుగుతున్న బొగ్గు, ఇసుక లారీల వల్ల. యాక్సిడెంట్ అయ్యి పశువులప్రాణాలు పోతున్నాయని. యాక్సిడెంట్ అయిన సందర్భంగా. మనుషులకు కాళ్లు చేతులు ఇరుగుతున్నాయని ఇందుకు ప్రభుత్వం యంత్రాంగం. గ్రామపంచాయతీ సమస్యలపై చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు. సత్ర పల్లి సాంబశివరావు. శాఖ కార్యదర్శి. సత్యమ్మ. నరసమ్మ సోమిరెడ్డి బాబురావు. చిన్న. సంజీవ రెడ్డి. పాపయ్య మరి కొంతమంది పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 4 లక్షలు పట్టివేత



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుండి రేపు 5 గంటల వరకు నిరంతరం వాహన తనిఖీలలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో హనుమాన్ టెంపుల్ ఏరియా మరియు అంబేద్కర్ సెంటర్ నందు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తుల నుండి ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్నటువంటి 4 లక్షల రూపాయలను మణుగూరు సిఐ సతీష్ కుమార్, ఎస్సై రాజేష్ వారి సిబ్బందితో పట్టుకోవడం జరిగింది. అట్టి వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్న డబ్బులను ఎఫ్ఎస్టి టీం వారికి అప్పగించినట్లు ప్రకటనలో తెలిపారు.

## ఎంవీటీసీలో కనీస వసతులు కల్పించాలి : ఏఐటీయుసి



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** యంవిటీసీ క్లాస్ రూమ్స్ లో సరైన ఫాన్స్ , కూలర్స్ , ఫ్రిడ్జ్ రిపేర్ లో ఉండడం తో మంచి నీరు త్రాగడానికి కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే క్లస్ రూమ్స్ లో ఏసిలను, రెండు ఫ్రిజ్ లను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లో ఎం విటిసి మేనేజర్ నాగేశ్వరావు కి శుక్రవారం మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ కౌన్సిల్ మెంబెర్ దాట్ల సందీప్ కుమార్, కౌన్సిల్ మెంబెర్ Dv విజయ్ కుమార్, kchpఅస్సిటెంట్ పిట్ సెక్రెటరీ శెట్టి, bvvసత్యనారాయణ, P హరినాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ , కాంట్రాక్ట్ లెక్చరర్ల పరిశీలించిన పీఓ



**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బీఈడీ కాలేజీ లో గెస్ట్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్లను అకాడమిక్ ఇయర్ వారి యొక్క పర్ఫార్మెన్స్ పై సమీక్ష. వారిని కొనసాగించడానికి డెమో ద్వారా వారి యొక్క బోధనను పరిశీలించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో బిఈడి కళాశాలలో పనిచేయుచున్న గెస్ట్ మరియు కాంట్రాక్టు లెక్చరర్ల డెమోను కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన పరిశీలించారు. బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం లెక్చరర్లు విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యా బోధన ఏ విధముగా విద్యార్థులకు బోధిస్తున్నది పరిశీలించడానికి సబ్జెక్టుల వారీగా ఒక్కొక్కరిని పిలిచి వారి యొక్క డేమోను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డీఈవో వెంకటేశ్వర చారి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంవో రమణయ్య ,ఏ టి డబ్ల్యూ నరసింహారావు, మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీ

**- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు తప్పవు**
**- ఎస్సై ఇరుగు జీవన్ రాజు**



**జూలూరుపాడు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** అక్రమంగా నగదు, మద్యం, తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జూలూరుపాడు ఎస్సై జీవన్ రాజు హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో శుక్రవారం మండల పరిధిలోని ఒంటి గుడిసె క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఎస్సై ఇరుగు జీవన్ రాజు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూలూరుపాడు పరిధిలోని ఒంటి గుడిసె క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల్లో అక్రమంగా నగదు, నగలు, మద్యం రవాణా చేయడం నేరమని చెప్పారు. రూ. 50వేలకు మించి నగదును తీసుకెళ్లితే సీజ్ చేస్తా మ న్నారు. నగదు, నగలకు సంబంధించిన ధ్రువపత్రాలను విధిగా తమ వద్ద ఉంచు కోవాలని సూచించారు. ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి , సూర్యం, కుటుంబరావు, వెంకటేశ్వర్లు, హోంగార్డు కుటుంబరావు పాల్గొన్నారు.

## తీవ్ర ఉష్ణోగ్రతలకు క్షీణిస్తున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితులు



**మణుగూరుబీ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి:** పీకే ఓసి లో ఉత్పత్తి కోసం పని భారం విపరీతంగా పెరుగుతుందని గుర్తింపు సంఘం నాయకులు బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు పీకే ఓసి 2024-25 టార్గెట్ 104. 5 లక్షల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా యాజమాన్యం కార్మికులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తుందన్నారు మ్యాన్ పవర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. మ్యాన్ పవర్ లేకపో తే ఉత్పత్తి లక్ష్యం సాధ్యం కాదన్నారు. ఇపీ ఆపరేటర్లు, డ్రైవర్లు టెక్నీషియన్స్, సూపర్వైజర్స్, ఓవర్ మాన్ లు అని స్టెంట్ మేనేజర్ల తదితర విభాగాల లోతగినంత మాన్ పవర్ లేదన్నారు దీని కారణంగా తక్కువగా ఉన్న కార్మికుల మీద ఎక్కువ పని భారం పడుతుం దన్నారు కార్మికులు అనారో గ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేయలేక తీవ్రమైె న ఎండలకు అలసి పోతున్నారని ఒకరోజు డ్యూటీకి వస్తే రెండు రోజులు ఆస్పత్రుల పాలవుతున్నారని ఆయన ఆరోపిం చారు. సపోర్ట్ ఎక్విప్మెంట్ లేక ఉత్పత్తికి సాధ్యం కావడం లేదన్నారు సర్వే ఆఫ్ కావడంతో చాలా ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు. గ్రేడర్ లు, డోజర్లు సర్వే ఆఫ్ గురయ్యాయని అన్నారువాటర్ ట్యాంకులు లేవన్నారు టైర్లు లేక డంపర్లు బిడి అయినాయని అన్నారు. ఇలానే కొనసాగితే ఉత్పత్తి లక్ష్యం సాధ్యం కాదన్నారు. మ్యాన్ పవర్ ని నియమించుకోవాలని సపోర్ట్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు . యాజమాన్యం ఇలానే కార్మికులకు అన్యాయం చేస్తే బాధ్యతాయుతమైన యూనియన్ గా సహించేది లేదని హెచ్చరించారు. ఏఐటీయూసీ ఎర్రజెండా కార్మికులకు కష్టకాలంలో అండగా ఉంటుందని అవసరమైతే ఉద్యమాలు నిర్వహి స్తామ ని అన్నారు.

## ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు మిలీషియా సభ్యులు



**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా కమాండర్ పొడియం ఇడుమయ్య, డీఏకేఎంఎస్ అధ్యక్షురాలు ఉయకే ముత్యాలక్క శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. పోడియం ఇడుమయ్య అలియాస్ హరీష్ 2011 సంవత్సరంలో మిలీషియా సభ్యుడిగా చేరాడు. అప్పటి నుండి మిలీషియా సభ్యుడిగా ఉంటూ 2022 సంవత్సరంలో నెమలగూడ ఆర్పీసీకి మిలీషియా కమాండర్ అయ్యాడు. ఉయికే ముత్యాలక్క కిష్టరామ్ ఏరియా కమిటీ నెమలగూడ ఆర్పీసీ డీఏకేఎంఎస్ లో సభ్యురాలిగా చేర్చుకున్నారు. అప్పటి నుండి సభ్యురాలిగా ఉంటూ మావోయిస్ట్ పార్టీ నాయకులు చెప్పిన విధంగా పని చేశారు.

## ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని కలిసిన గద్దల రమేష్



**పాల్వంచ, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డిని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ శుక్రవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సంద ర్భంగా గద్దల రమేష్ మాట్లాడు తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమని అందులోనే భాగంగా ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని రాష్ట్ర చరిత్రలో అత్యధిక మెజార్టీతో రామ సహాయం రఘురాంరెడ్డిని ఖమ్మం జిల్లా ప్రజలు మూడు లక్షల మెజార్టీ పైగా గెలిపించబోతున్నారని గద్దల రమేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ రఘురాం రెడ్డి గెలిపి ధ్యేయంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరినారు ఉమ్మడి ఖమ్మం జిల్లా రఘురాం రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.

# మూడవసారి మోదీని ప్రదానిని చేద్దాం

**- మోదీ దూతగా ఆశీర్వదించండి**

**- బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు**



**ములకలపల్లి, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:** ప్రధానిగా మోదీని గెలిపిస్తేనే దేశంలో పాలన బాగుంటుందని, మూడవ సారి మోదీని ప్రధాని చేయటానికి, తనను దూతగా భావించి, ఆశీర్వదించాలని, ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట, పొగళ్లపల్లి, ఒడ్డుగూడెం, చౌటిగూడెం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనులు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. అనంతరం ములకలపల్లిలో రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ములకలపల్లిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉభయ జిల్లాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. నరేంద్ర మోదీ దూతగా మీరంతా తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఎన్నికల్లో బీజేపీని మరోసారిర్ బలపర్చి సుస్థిరపాలనకు అవకాశం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, కూలీలు బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ రోడ్ షోలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, పార్లమెంట్ ప్రభారి నంబూరి రామలింగేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ గొట్టేపూడి దుర్గా శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు అనుమోలు శ్రీనివాస్, కార్యదర్శి శెనగపాటి సీతారాములు, అప్పయ్య, పోలయ్య పాల్గొన్నారు.



# పిల్లలు వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి

**- డిజీయం (పర్సనల్) యస్.రమేష్**

**మణుగూరు రూరల్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో భద్రాద్రి స్టేడియం పివి కాలనీ నందు 26. 04. 2024 సాయంత్రం 5. 00 గంటలకు సింగరేణి ఉద్యోగుల బాలబాలికలకు పలు క్రీడలలో శిక్షణ నిమిత్తం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం2024ను ఏరియా డిజియం(పర్సనల్) యస్. రమేష్చే లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డీజీయం ( పర్సనల్) నా ఎస్. రమేష్ మాట్లాడుతూ... క్రీడలు శారీరక ఉత్సాహాన్ని, మానసిక ఉల్లాసాన్ని, చురుకుదనాన్ని, సమయస్ఫూర్తిని నైపుణ్యతను ఎంతగానో పెంచుతాయి. పిల్లలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతగానో దోహదపడతాయి. సింగరేణి కుటుంబాల బాల బాలికలు ఎండలో తిరుగుతూ, సెల్ ఫోన్లు వినియోగిస్తూ వేసవి సెలవులను వృధ చేసుకోకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తి, నైపుణ్యత పెంపొందించుటకు గాను సింగరేణి యాజమాన్యం ది. 26. 04. 2024 నుండి మే 20వ తేదీ వరకు ఫుట్బాల్, అథ్లెటిక్స్ వాలిబాల్, కరాటే మరియు బాస్కెట్ బాల్ విభాగాలలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి. కావున, సింగరేణి ఉద్యోగులు ఈ ఉచిత శిక్షణ శిభిరంలో 18 సం ॥ లోపు వయస్సు గల తమ పిల్లలను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా తమ పిల్లలు మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని తెలియజేశారు.
సి ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని తెలియజేశారు.
ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏ ఐ టి యు స యూనియన్ నాయకులు యం. ఈశ్వర్, ఐ ఎన్ టి యు సి నాయకులు వి. కృష్ణం రాజు, సీఎంఓ ఏ ఐ అధ్యక్షులు కృష్ణ మూర్తి , దబ్ల్యూ పీఎస్ అండ్ జి ఏ కార్యదర్శి యండి మదార్ సాహెబ్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్, స్పోర్ట్స్ మెన్, రాంలాల్, శిక్షకులుok ప్రేమ్ కుమార్, నాగ రాజు, మనోజ్ కుమార్, ల్లో స్వేతన్, కుమారి పద్మ, శ్రీ అరుణ్ పాల్, బాల బాలికలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: రామ్ కుమార్ గోపాల్





**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణాను అరికట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాంకుమార్ గోపాల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ రోడ్ లోని పోలీస్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ మరియు చర్ల రోడ్డులోని పోలీస్ చెక్ పోస్ట్, కూనవరం రోడ్డులోని ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్, బ్రిడ్జి సెంటర్లోని సరిహద్దు చెక్ పోస్ట్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల వద్ద పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని చెక్ చేయాలని, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి రాష్ట్రంలోకి అక్రమంగా మద్యం మరియు డబ్బు రవాణా మరియు ఇతర బహుమతులను తరలిస్తే అరికట్టాలని అధికారులకు సూచించారు. అలాగే లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వ్యయ పరిశీలకుల బృందాలు పకడ్బందీగా నమోదు చేయాలని, అన్ని బృందాలు సమన్వయంతో పనిచేయాలని డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్య పరచాలని, అదేవిధంగా బ్యాంకు ఖాతాలను డిజిటల్ లావాదేవి లను తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. ర్యాలీలు, సమావేశాలు జరిగినప్పుడు తప్పని సరిగా ముందుగా అనుమతి పొందిన వాహనాలను ప్రచారంలో ఉపయోగించాలని, ఎవరైతే అనుమతి తీసుకోకుండా ప్రచార వాహనాలు, సభలు, ర్యాలీలు నిర్వహిస్తే ఈసీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ ఆఫీసర్ వేల్పుల శ్రీనివాసరావు, లైజనింగ్ ఆఫీసర్ పృధ్వీరాజ్ ,సిఐ సంజీవరావు, ఎఫ్ ఎస్ టి బృందం అధికారి మధు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:**

జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం లో ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ తో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తు ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో



కొత్తగూడెం , ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారి గారికి పంపడం జరిగినది. రెండవ రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా1162 ప్రిసైడింగ్ అధికారులు,1162 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2324 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్ సూపరిటెండెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# మతోన్మాద శక్తులను ఓడించే సత్తా కాంగ్రెస్‌కే ఉంది: మహమ్మద్ ఖాన్


**బూర్గంపహాడ్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:**



గత 10 సంవత్సరాలుగా దేశంలో మత విద్వేషాలు వేగంగా వ్యాప్తి చెందడం వల్ల ముస్లిం మైనారిటీ సమాజంతో పాటు ఇతర స్థానికులు కూడా దేశ వ్యాప్తంగా అభద్రతా భావానికి గురవుతున్నారు దేశంలో మతోన్మాదం వల్ల ఎక్కువ నష్టాలు చవిచూడాలంటే కేంద్రంలో సెక్యులర్ పార్టీల ప్రభుత్వం అవసరం, దీని కోసం కాంగ్రెస్ నేతృత్వంలోని భారత కూటమిని అధికా రంలోకి తీసుకురావడం దేశానికి మేలు చేస్తుంది. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో శరవేగంగా విస్తరిస్తున్న మతతత్వ వాదాన్ని అరికట్టాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది మతతత్వాన్ని ఓడించేందుకు ప్రతి పాదిత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్ష పార్టీలను విజయ వంతం చేయాలని కోరారు. తెలంగాణలో భాజపాను ఓడించగల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు ముస్లింలు ముఖ్యంగా యువత పూర్తిగా ఓటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తద్వారా ఆధునిక భారత దేశంలో నిర్మించడంలో వంతు పాత్ర పోషించాలని ముస్లిం సోదరులను పండితులను మైనార్టీలను అభ్యర్థించారు, ముఖ్యంగా మైనారిటీ కమ్యూనిటీ వారి ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచాలి తక్కువ ఓటింగ్ కారణంగా, కమ్యూనల్ భారత్ లేదా జనతా పార్టీ అభ్యర్థులు లబ్ది పొందుతారనే ఆందో ళనలు ఉన్నాయి. మైనారిటీ కమ్యూనిటీ దానిని తొలగించడం చాలా ముఖ్యం అని అన్నారు.

# ఆదరించండి అందుబాటులో ఉంటా

**- రోడ్ షోలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు**



**ములకలపల్లి, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:**

ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలు ఆదరించి, కారు గుర్తు ఓటేసి పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే, ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్ షోలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయొద్దని, ఎల్లప్పుడూ మీ కళ్లెదుటే ఉంటూ పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్ర సమస్యలను వెలుగెత్తి చాటుతున్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ 420 హామీలతో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిందని నేడు కరెంటు, రైతుబంధు, కల్యాణలక్ష్మి తదితర కార్యక్రమాలు ప్రజలకు చేరకుండా నిలిపివేశారని, ఇలాంటి పార్టీలను నమ్మకుండా కేసీఆర్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నామాగా ఉన్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మకుండా కేసీఆర్ను దృష్టిలో ఉంచుకుని నామాను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా మీ వెంటే ఉండే వ్యక్తి నామా అని, ఇక్కడి సమస్యను ఢిల్లీలో వినిపించి సమస్యను పరిష్కారమయ్యేంతవరకు కృషిచేస్తారని ఆయన పనితీరును వివరిస్తూ ఓట్లు వేయాలని కోరారు. మండలంతో నామాకు ప్రత్యేక అనుబంధం ఉందని, మండలం నుంచి రెండుసార్లు అత్యధిక మెజార్టీ వచ్చిందని, మరోమారు ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షోలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, సున్నం నాగమణి, వగ్గెల పూజ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడి 4 నెలలే

- **10 సంవత్సరాలు మాయమాటలే చెప్పారు**
- **ఖజానా మొత్తం ఖాళీ చేసి వెళ్లారు**
- **మీరా మాట్లాడేది**
- **ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ చేయటం తథ్యం**
- **రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి.. మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే జారే**







**అశ్వారావుపేట, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతుందని ఇప్పటికే ఇచ్చిన హామీలలో 90 శాతం అమలు చేసి ధైర్యంగా ప్రజల మధ్యకు వచ్చామని మీలా పది సంవత్సరాలు మాయమాటలు చెప్పలేదని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. దమ్మపేట మండలం వడ్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు, ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్యే అనంతరం జరిగిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించడంలో విఫలమైందని పంటలు ఎండుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ముందుగా వారి ప్రభుత్వంలో సాగుకి నీరు ఎందుకు ఇవ్వలేదు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చేందుకు కూడా డబ్బులేకుండా ఖజానా మొత్తం ఖాళీ చేసి వెళ్లిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయడం తథ్యమని వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఇక బిజెపి మతాన్ని రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తుందని భగవంతుడైన రాముని రాజకీయాలకు వాడుకునే దౌర్భాగ్య స్థితికి బిజెపి దిగజారిందన్నారు. ప్రధానమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి దిగజారుడు మాటలు మాట్లాడడం ఇప్పుడే చూస్తున్నామని ఇటువంటి నీచ రాజకీయాలు నేనెప్పుడూ చూడలేదన్నారు. రామ సహాయం రఘురాం రెడ్డికి ఈ ప్రాంతం నుంచి మంచి మెజారిటీ అందించి చిరకాలం గుర్తుండేలా చేయాలనీ, అందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు.

### దోచుకున్నది దాచుకోవటానికి ఉద్యమం చేస్తారా... మంత్రి పొంగులేటి

10 సంవత్సరాలలో ప్రజల దగ్గర దోచుకున్న రూ. 1. 50 లక్షల కోట్లు దాచుకోవటానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమం చేస్తారట అని మంత్రి పొంగులేటి విమర్శనాస్త్రాలు గుప్పించారు. రామసహాయం రఘురామిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి వాగ్బాణాలని సంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అన్యాయం జరుగుతుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆందోళన చెందవలసిన అవసరం లేదని పదేళ్లపాటు మీ దోపిడీ పాలనపై విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారన్న విషయాన్ని మరవద్దన్నారు. రామసహాయం రఘురామిరెడ్డి మృతి స్వభావని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ఈ నియోజకవర్గంలో నుంచి మంచి మెజార్టీ అందించేందుకు కృషి చేస్తాం.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గ్రామసహాయం రఘురాం రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గతంలో శాసనసభకు పోటీ చేసిన తనకంటే ఎక్కువగా మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని 5 మండలాల ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.